1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 15 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 15 Februry 2025 PAGES : 8 PRICE : 5/-

## ఢిల్లీ సీఎం ఎంపికలో సర్‌ప్రైజింగ్ నిర్ణయం!



- మూడు దశాబ్దాల తర్వాత బీజేపీ అధికారం కైవసం
- ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో తొందరపాటు పనికి రాదానే భావనలో బీజేపీ
- సుదీర్ఘ కాలం తర్వాత దక్కిన అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలనుకుంటోంది.
- ఢిల్లీ కోసం ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములాను బీజేపీ తెరపైకి తెస్తోంది.




## అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు

- కూటమి ప్రభుత్వ నిర్ణయం
- వివిధ స్థాయిల్లో బ్రాండ్ అంబాసిడర్లు
- నామినేషన్ పద్ధతిలో అర్హత, నైపుణ్యం ఆధారంగా నియామకం
- ఏడాది కాలానికి బ్రాండ్ అంబాసిడర్ల నియామకం


# తప్పు చేస్తే తప్పించుకోలేరు

- నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు
- రాజకీయ నేతల ముసుగులో ఉన్న నేరస్థులను ఏరిపారేయాలి: సీఎం చంద్రబాబు..
- స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివాళ్లనైనా ముంచేస్తారు
- బద్ధాన్ని పదేపదే చెప్పి అదే నిజమని నమ్మించాలనేది వారి తాపత్రయం
- అమరావతిలో టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం



**అమరావతి**

రాజకీయ నేతల ముసుగులో నేరస్థులు ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. ఏపీలో గత ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తులు ఇప్పుడు కొత్తదారులు వెతుక్కుంటున్నారని ఆయన మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు, అలాగే టీడీపీ కార్యకర్తల సంక్షేమంపై పార్టీ నేతలతో ఆయన ప్రధానంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. నేరస్తులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని వ్యాఖ్యానించారు. ఐదేళ్లు - మిగతా3లో



## ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ గిఫ్ట్

- హెక్సాగ్నల్ సిరామిక్ హీట్ షీల్డ్ టైల్స్‌ను ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ అందజేశారు.
- 2024 అక్టోబర్ 13, స్టార్‌షిప్ ఫ్లైట్ టెస్ట్ 5 అని అక్షరాలు ముద్రితమై ఉన్నాయి.
- అంతరిక్షం, సాంకేతిక, ఆవిష్కరణ తదితర అంశాలపై చర్చించాం
- ఎలాన్ మస్క్‌తో సమావేశం మంచిగా జరిగింది
- ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ

# దేశంలోనే ఇ-స్పోర్ట్స్‌కు కేంద్రంగా ఏపీ

- సీఎం చంద్రబాబు సారథ్యంలో క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా అడుగులు
- కేంద్ర కార్మిక ఉపాధి క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**ఢిల్లీ**

సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీకి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా,యవజన,క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్రమంత్రి మాండవీయను కలిసి పూల బొకేతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ..ఇప్పటికే అత్యుత్తమ నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరణ వంటి అంశాలు కూటమి ప్రభుత్వం హయంలో - మిగతా3లో



## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదు

- విశాఖ స్టీల్ ప్లాంట్ పై కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ
- చంద్రబాబు, లోకేశ్ కృషి వల్ల ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందన్న కేంద్ర సహాయ మంత్రి

**విశాఖ**

విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. కొన్ని కారణాల వల్ల స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉందని చెప్పారు. దేశంలోనే అత్యున్నతమైనది విశాఖ స్టీల్ ప్లాంట్ అని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం ఏపీ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని చెప్పారు. ముఖ్యమంత్రి - మిగతా3లో

## ఈ దాడితో లబ్ధి పొందింది ఎవరు?



- బీజేపీ నుంచి ఇప్పటికీ సమాధానం లేదు: షర్మిల
- పుల్వామా ఘటనకు నేటితో ఆరేళ్లు
- అమర జవాన్లకు నివాళులు అర్పించిన షర్మిల
- పుల్వామా ఘటనపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము కేంద్రానికి లేదని విమర్శలు

**అమరావతి**

ఆరేళ్ల కిందట సరిగ్గా ఇదే రోజున (2019 ఫిబ్రవరి 14) పుల్వామాలో ఉగ్రదాడి జరిగి 40 మంది భారత జవాన్లు వీరమరణం పొందడం తెలిసిందే. నేడు దేశవ్యాప్తంగా పుల్వామా అమరవీరులకు సంతాపం తెలియజేస్తున్నారు. తాజాగా, ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల దీనిపై స్పందించారు. 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా ఉగ్రదాడిలో వీరమరణం పొందిన 40 మంది జవాన్లకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. ఆ జవాన్ల త్యాగాన్ని ఈ దేశం ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు. "దేశ చరిత్రలో ఇదొక బ్లాక్ డే. ఈ దుర్ఘటన జరిగి ఆరేళ్లు అవుతోంది. ఈ దాడితో ఎక్కువగా లబ్ధి పొందింది ఎవరు? - మిగతా3లో



## కొత్త సీఈసీ ఎంపికకు కసరత్తు

- 18న రాజీవ్ కుమార్ పదవీవిరమణ
- కొత్త సీఈసీ ఎంపిక ప్రక్రియ త్వరలోనే ప్రారంభం
- ఈనెల 17న సెలక్షన్ కమిటీ సమావేశమయ్యే అవకాశం
- సీఈసీగా 2022 మేలో రాజీవ్ కుమార్ నియమితులయ్యారు.

# అధికారముందనే అహంకారమా?

- వంశీ అరెస్ట్‌పై వైఎస్ జగన్ ఫైర్
- గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్
- తీవ్ర అధికార దుర్వినియోగంతో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ.. అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు



**గుంటూరు**

రాష్ట్రంలో చట్టానికి, న్యాయానికి చోటు లేకుండా పోయిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర అధికార దుర్వినియోగంతో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ.. అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని కూటమి ప్రభుత్వంపై మండిడ్డారు. మాజీ ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ అరెస్ట్, కొఠారు అబ్బయ్య చౌదరిపై పెట్టిన అక్రమ కేసు వ్యవహారంపై తాజాగా ఆయన స్పందించారు. వంశీ విషయంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ వ్యవహరిస్తున్న తీరు అత్యంత అన్యాయంగా ఉంది. గన్నవరం కేసులో తనపై టీడీపీ వారు ఒత్తిడి తెచ్చి, తప్పుడు కేసు పెట్టించారంటూ సాక్షాత్తూ జడ్జిగారి ముందు దళిత యువకుడు వాంగ్మూలం ఇచ్చి, అధికారపార్టీ కుట్రను బట్టబయలు చేస్తే, తమ బండారం బయటపడిందని, తమ తప్పులు - మిగతా3లో

# తప్పు చేస్తే తప్పించుకోలేరు

-మొదటిపేజీ తరువాయి

ప్రజాస్వామ్యాన్ని చంపి ఇప్పుడు కొత్తదారులు వెదుకుతున్నారని విమర్శించారు. అబద్ధాన్ని పదేపదే చెప్పి అదే నిజమని నమ్మించాలనేది వారి తాపత్రయం అని వివరించారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేస్తారని, నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు వాళ్లు అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

దాడులు, విధ్వంసాలు, హత్యలు అటవిక పాలనలోనే జరుగుతాయని స్పష్టం చేశారు. తాము ప్రజాస్వామ్యవాదులం అని, తాము చట్టబద్ధంగానే పరిపాలన సాగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటుకు ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల



ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. కష్టపడి పని చేసి భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే పార్టీ కార్యకర్తల సంక్షేమంపైనా నేతలను ఆరా తీశారు. ఇప్పటివరకూ కార్యకర్తల సంక్షేమానికి ఎంత ఖర్చు పెట్టిందీ, చెల్లించాల్సినవి ఇంకెన్ని ఉన్నాయనే అంశాలను నేతలతో చంద్రబాబు చర్చించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "నేరస్థులు రాజకీయం ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి ఎంతో ప్రమాదం. అలాంటి వారిని గుర్తించి ఏరివేయాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్లపాటు రాష్ట్రం రావణకాష్టంగా మారింది. తప్పులు మీద తప్పులు చేసి ప్రజలు, ప్రతిపక్షాలను హింసించారు. ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి.. అది చాలదన్నట్లు ఇప్పుడు కొత్తదారులు వెతుకుతున్నారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని నమ్మించాలని తాపత్రయ పడుతున్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. నా దళితులు నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు కనిపిస్తున్నారు. ఆటవిక రాజ్యంలో దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరిగాయి. మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సాగుతోందని" చెప్పారు.

# దేశంలోనే ఇ-స్పోర్ట్స్‌కు కేంద్రంగా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

జరిగాయని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. యువతకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో క్రీడా సముదాయం ఏర్పాటు ద్వారా, "మల్టీపర్పస్ హాల్, అథ్లెటిక్స్ ట్రాక్, ఫుట్‌బాల్ ఫీల్డ్, స్విమ్మింగ్ పూల్" వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని. ఈ మౌలిక సదుపాయాలు కేవలం క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా, యువత అభివృద్ధి సమాజంతో అనుసంధానం చేస్తూ అవకాశాలను అందిస్తాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా పట్టణాలు/నగరాలలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాలు లేవని, ఈ నేపథ్యంలో మంత్రి వర్యులు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కొన్ని ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్రంలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాల స్థాపన కోసం ప్రతిపాదన బడ్జెట్ ను మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో అన్ని నగరాలలో క్రీడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి 280.9 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని, రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు కు సహకారం అందించాలని, రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటి లో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా



నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిల్లీలోనీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో కేంద్ర మంత్రికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఆంధ్రప్రదేశ్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, ఏప్రిల్ నెలలో ఏపీలో పర్యటించనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రాష్ట్రంలో స్థిరమైన ఇ - స్పోర్ట్స్ వ్యవస్థను నెలకొల్పడానికి రాబోయే నాలుగు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి ?255 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని మంత్రి కోరారు. తద్వారా దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఇ-స్పోర్ట్స్‌కు కేంద్రంగా చేయాలనే లక్ష్యంగా పని చేయడానికి వెసులుబా టు ఉంటుందని తెలిపారు.

# అధికారముందనే అహంకారమా?

-మొదటిపేజీ తరువాయి

బయటకు వస్తున్నాయని తట్టుకోలేక, దాన్నికూడా మార్చేయడానికి చంద్రబాబుగారు దుర్మార్గాలు చేస్తున్నారు. సత్యానికి కట్టుబడి నిజాలు చెప్పినందుకు దళిత యువకుడ్ని పోలీసులను పంపించి మరీ వేధించడం ఎంతవరకు కరెక్టు? వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి వారిని బెదిరించి, భయపెట్టడం కరెక్టేనా? ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమేనా?.

వంశీ పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై వైఎస్ జగన్ ఫైర్

మీ కక్షలు తీర్చుకోవడానికి ఇన్నిరకాలుగా వ్యవస్థలను వాడుకుని దుర్మార్గాలు చేస్తారా? సుప్రీంకోర్టు దృష్టిలో ఉన్న ఈ కేసులో, వారి ఆదేశాలను అనుసరించి దిగువ కోర్టు క్షుణ్నంగా కేసును విచారిస్తుంటే, పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటకు వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరకు జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేయడం, అధికారముందనే అహంకారంతో మీరు చేస్తున్నది అరాచకం కాదా ఇది? అధికార దుర్వినియోగం కాదా? వంశీ



అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా ఈ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. .. మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబయ్య చౌదరి(%ఖశ్శీఖతీబ ూఎఋఋ జష్ట్రశీఝఖతీఎ%)పై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నాను. కళ్యాణ మండపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్ టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టి.. తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోను కోట్లమంది ప్రజలు చూశారు. మరి ఎవరిపై చర్యలు తీసుకోవాలి?.

తప్పులు టీడీపీ వారు చేసి, వారిపై చర్య తీసుకోమని కోరితే.. పోలీసులు ఎదురు కేసులు పెట్టి అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. అందులోనూ 307, అంటే హత్యాయత్నం కేసులు పెట్టడం ఏంటి? అందులోనూ బాధితులపైన. రాష్ట్రంలో దిగజారిన వ్యవస్థలకు ఈ ఘటన నిదర్శనం కాదా? చంద్రబాబుగారూ! .. ప్రజలకు ఇచ్చిన సూపర్-6, సహా ఇచ్చిన 143 హామీలు నిలబెట్టుకోలేక, ఒక్కదాన్నీ కూడా అమలు చేయక, అంతకుముందున్న పథకాలను సైతం రద్దుచేసి, ప్రజలను సంక్షోభంలోకి నెట్టారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి మా పార్టీకి చెందిన నాయకులను, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు, తప్పుడు సాక్షులుతో అక్రమ అరెస్టులకు(%×శ్రీశ్రీవస్థుఖశ్రీ ూతీతీవర౦%) దిగుతున్నారు. మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటూనే ఉన్నారు. తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నాం అని ఎక్స్‌లో వైఎస్ జగన్(%హ ఝీఖస్త్రుఖఅ%) పోస్ట్ చేశారు

# రోజాకు బిగిస్తున్న ఉచ్చు

**తిరుపతి :** ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో అగ్రభాగాన ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ టీడీపీ నేతల చెవుల్లో మారుమోగిపోతున్నాయి. దీంతో రోజా విషయంలో కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆర్కే రోజాను కూడా త్వరలో అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. నగరి ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే రోజా తర్వాత మంత్రిగా నాటి వైసీపీ హయాంలో బాధ్యతలను స్వీకరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 2019 నుంచి 2024 వరకూ ఆర్కే రోజా టీడీపీముఖ్య నేతలపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ప్రధానంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లపై ఆమె చేసిన వ్యాఖ్యలతో నాడే టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు ఆర్కే రోజా టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన లొసుగులను ఆసరాగా చేసుకుని ఆమెపై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆడుదాం ఆంధ్ర పేరిట గత ప్రభుత్వ హయంలో పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగినట్లు ఆర్కే రోజాపై టీడీపీ నేతలు సీఐడీకి ఫిర్యాదులు చేశారు. దీనిపై సీఐడీ విచారణ కూడా ప్రారంభించనట్లు తెలిసింది. ఎన్ని నిధులు వెచ్చించారు? ఎంత క్రీడాకారుల కోసం ఉపయోగించారన్న దానిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. మంత్రిపదవి వచ్చిన తర్వాత... ఆర్కే రోజా కూడా తొలుత టీడీపీలో ఉండి తర్వాత వైసీపీలోకి వచ్చిన వారే. వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆర్కే రోజా నగరి నియోజకవర్గం నుంచి 2014, 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024లో జరిగిన ఎన్నికలలో మాత్రం ఓటమి పాలయ్యారు. వైసీపీ ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన రోజా తన పదునైన కామెంట్స్ తో టీడీపీ నేతలతో పాటు పవన్ కల్యాణ్ ను కూడా టార్గెట్ చేశారు. అయితే మంత్రివర్గంలో చోటు కోసమే రోజా నాడు చెలరేగి మాట్లాడారన్న వార్తలు కూడా వచ్చాయి. రోజా ఆశించినట్లుగానే కేబినెట్ లో జగన్ చోటు కల్పించారు. 2019లో గెలిచిన వెంటనే రోజాకు మంత్రి పదవి రాకపోవడంతో ఆమె ప్రమాణస్వీకార కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు. అయితే మంత్రి వర్గ పునర్వ్యస్తీకరణలో భాగంగా జగన్ ఆమెకు అవకాశమిచ్చారు. క్రీడా, పర్యాటక, యువజన సర్వీసుల శాఖను అప్పగించడంతో ఆమె మరింత రెచ్చిపోయారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు కూడా. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో ఇక రోజా మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదు

-మొదటిపేజీ తరువాయి



చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని కేంద్ర సహాయ మంత్రి చెప్పారు. ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం రూ. 11,400 కోట్ల ప్యాకేజీని ఇచ్చిందని తెలిపారు. ప్లాంట్ అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ను నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

## అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు

రాష్ట్ర రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అనుమతితో వివిధ స్థాయిల్లో బ్రాండ్ అంబాసిడర్లను నియయమించుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు. సుస్థిరత, అభివృద్ధి, ఆవిష్కరణ, సామాజిక స్థితి ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేయనున్నారు. ముఖ్యంగా, రాజధాని ప్రాంత ప్రజలతో మమేకమైన వారిని ఎంపిక చేయాలని నిర్ణయించారు. నామినేషన్ ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని, సీఎం లేదా సీఎంవో నామినేట్ చేసినవారిని నియమించేందుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. నామినేషన్లతో పాటు నైపుణ్యం, అర్హత, స్థాయి ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఈ బ్రాండ్ అంబాసిడర్ల నియామకం ఏడాది కాలానికి వర్తించనుంది. అంతర్జాతీయ నగరంగా అమరావతిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులు ఆకర్షించడం ఈ కార్యాచరణ వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాలు.

## ఈ దాడితో లబ్ధి పొందింది ఎవరు?

-మొదటిపేజీ తరువాయి

దాడులకు సంబంధించి విచారణలో ఏం తేలింది? భద్రత వైఫల్యం పట్ల ఎవరు బాధ్యత తీసుకున్నారు? కాంగ్రెస్ పార్టీ అడిగిన ఈ ప్రశ్నలకు బీజేపీ నుంచి ఇప్పటికీ సమాధానం లేదు. పుల్వామా దాడిపై శ్వేతపత్రం అడిగితే విడుదల చేసే దమ్ము కేంద్రానికి లేదు" అని షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.

# వంశీని పక్కాగా బుక్ చేస్తున్నారే

**విజయవాడ :** వల్లభనేని వంశీ అరెస్టుపై టీడీపీ, వైసీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ నేతలు ఖండిస్తుంటే.. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయ్యిందని టీడీపీ నాయకులు స్పష్టం చేస్తున్నారు. లిస్టులో మరికొందరు ఉన్నట్టు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. కిడ్నాప్, దాడికి సంబంధించిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.. వంశీకి నోటీసులు ఇచ్చారు. వంశీని అరెస్టు చేస్తున్నట్టు ఆయన భార్యకు పోలీసులు తెలియజేశారు. అయితే ఈ వ్యవహారంపై వైసీపీ, టీడీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ ఖండించగా.. టీడీపీ నాయకులు సమర్థిస్తున్నారు.'వంశీ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం. ఉపసంహరించుకున్న కేసులో అరెస్ట్ ఏంటి. కక్షపూరిత రాజకీయాలు ఉండకూడదు. ఇలాంటి రాజకీయాలు మంచిది కాదు' అని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో రెడ్ బుక్ పాలనకి వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్ ప్రత్యక్ష ఉదాహరణ. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు కేసు వెనక్కి తీసుకున్నాడు. అయినా అక్రమంగా వంశీని అరెస్ట్ చేయడమేంటి? వంశీ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం' అని పలువురు వైసీపీ నేతలు స్పష్టం చేశారు'వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైంది. వంశీ, దేవినేని అవినాష్, కొడాలి నాని చీడపురుగులు. కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగింది. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుంది. వంశీ, అతని అనుచరులు నా ఇంటి పైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. నేను ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలి' అని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం డిమాండ్ చేశారు.వంశీపై కేసులు నమోదు చేసే క్రమంలో పోలీసులు ఆధారాలు క్రాస్ చెక్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వంశీపై ఫిర్యాదు చేసిన కిరణ్, సత్య వర్ధన్ కుల ధ్రువీకరణ పత్రాల కావాలంటూ విజయవాడ రూరల్ ఎమ్మార్వోకు విజయవాడ ఏసిపి దామోదర్ లేఖ రాశారు. వల్లభనేని వంశీతో పాటు మరికొందరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినందుకు ఫిర్యాదుదారుల కుల దృవీకరణ పత్రం అవసరం ఏర్పడింది.కేసు విచారణ ముందుకు వెళ్లాలంటే ఫిర్యాదు దారుల కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అంటున్నారు విజయవాడ సెంట్రల్ ఏసీపీ దామోదర్. ఏసీపీ లేఖతో రెవిన్యూ అధికారులను రామవరప్పాడులోని సత్యవర్ధన్ ఇంటికి వెళ్లారు. అక్కడ తాళాలు వేసి ఉన్నాయి. ఆయన ఫ్యామిలీ సభ్యులంతా అజ్ఞాతంలోకి వెళ్లారు. రామవరపాడులో ఇంట్లో ఎవరు అందుబాటులో లేనందున రెవెన్యూ అధికారులు వెనుదిరిగారు.వంశీతోపాటు మరికొందరిపై ఎస్టీ, ఎస్సీ కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే ఫిర్యాదుదారుల కమ్యూనిటీ నిర్ధారించాల్సి వుంది. ఇదిలావుండగా వారం రోజులుగా సత్య వర్ధన్‌ను విశాఖపట్నంలో బంధించారు వంశీ అనుచరులు. సత్యవర్ధన్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫ్యామిలీ సభ్యులు. వర్ధన్ మొబైల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా వైజాగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. వంశీ అనుచరుల నుంచి సత్యవర్ధన్ ను కాపాడారు పోలీసులు.ఇదిలావుండగా పోలీసుల తీరుపై వంశీ లాయర్లు మండిపడ్డారు. గంటకు పైగా కృష్ణలంక పీఎస్ లో వల్లభనేని వంశీ ఉంచి విచారించారు పోలీసులు. ఆయన నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. మరి న్యాయమూర్తి ముందు ఇవాళ వంశీని హాజరుపరుస్తారా లేదా అనేది చూడాలి.

కేసు ఏంటీ..

రెండేళ్ల కిందట గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై దాడి జరిగింది. రాళ్లు, కర్రలతో కొందరు దాడికి తెగబడ్డారు. ఓ కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పార్టీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే.. అతన్ని బెదిరించి, కిడ్నాప్ చేసి.. దాడి చేసినట్టు వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. వంశీని విజయవాడ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు.

పక్కాగా సెక్షన్లు

వల్లభనేని వంశీపై కిడ్నాప్, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. 140 (1), 308, 351 (3), రెడ్ విత్ 3 (5) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ 71వ నిందితుడిగా ఉన్నారు. అయితే పోలీసులు గత నాలుగు గంటలుగా సత్యవర్ధన్ కిడ్నాప్ పైనే ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. కోర్టులో అఫడవిట్ ను విత్ డ్రా చేసుకోవడం వెనక ఆయనను బెదిరించారన్న ఆరోపణల నేపథ్యంలోనే ప్రశ్నిస్తున్నారు. పది లక్షల రూపాయల నగదును కూడా సత్యవర్ధన్ కు ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో వల్లభనేని వంశీతో పాటు మరో ఐదుగురిపైన కూడా కేసులు నమోదు చేశారు. వల్లభనేని వంశీపై పెట్టిన కేసులు నాన్ బెయిల్ బుల్ వి ఉండటంతో ఆయనకు బెయిల్ వచ్చే అవకాశాలు ఇప్పట్లో లేవని న్యాయనిపుణులు చెబుతున్నారు. విశాఖలో ఉన్న సత్యవర్ధన్ ను కూడా విజయవాడకు తీసుకు వచ్చి పటమట పోలీస్ స్టేషన్ లో విచారణ జరుపుతున్నారు. సత్యవర్ధన్ స్టేట్ మెంట్ ను కూడా రికార్డు చేస్తున్నారు. పకడ్బందీగా పోలీసులు ఈ కేసులో వల్లభనేని వంశీని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేశారో ఇప్పటి వరకూ తమకు చెప్పలేదని వంశీ సతీమణి తెలిపారు. పోలీసులు ఇప్పటి వరకూ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని భార్య పంకజ శ్రీ అన్నారు.

# ముంపు వాసులను ముంచేసిన వైసీపీ ప్రభుత్వం



**ఐదేళ్ల అరాచక పాలనతో తట్ట మట్టి పని కూడా చేయలేదు**
**గుండ్లకమ్మ నిర్వాసితులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది**
**ముంపు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన**
**రూ.20 లక్షలతో రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం పూర్తి**
**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఫిబ్రవరి 14)**
ఒక్కసారి అంటే... నమ్మి ఐదేళ్లు అధికారమిచ్చిన ప్రజలకు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నరకం చూపెట్టారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశెపాడు మండలంలో గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ముంపుకు గురైన యర్రబాలెం గ్రామంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యుద్ధ ప్రాతిపదికన రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఏడు ముంపు గ్రామాల ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి

4

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర దేవాదయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహణ**
**సీఎం పర్యటనలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదు**
**ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 14)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లు పరిశీలించేందుకు కందుకూరు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కలెక్టర్ ఓ ఆనంద్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సబ్ కలెక్టర్ ఆఫీస్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం పర్యటనలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు, (తరువాయి 4లో...)

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# వైసీపీ అక్రమాలకు టీడీపీ నాయకుల మద్ధతు..!

**పీసీపల్లిలో వింత పరిస్థితి**
**ఇదేం రాజకీయం అంటున్న స్థానికులు**

**(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఫిబ్రవరి 14)**
పీసీపల్లి గ్రామ పంచాయతీలో పనులు చేయకుండానే రూ.35 లక్షలు స్వాహా చేశారు. ఆ అవినీతి పై విచారణ జరపాలని కొందరు వార్డు సభ్యులు, స్థానికులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు పై శుక్రవారం స్థానిక సచివాలయంలో డిఎల్‌పిఓ హనుమంతరావు విచారణ చేసేందుకు వచ్చారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. పీసీపల్లి సర్పంచ్‌గా వైసీపీకి చెందిన తాళ్ళూరు మరియమ్మ ఉన్నా స్థానిక వైసీపీ నాయకులే అంతా తామై నిధులు స్వాహా చేశారు. పీసీపల్లి షాడో సర్పంచ్‌గా న్యాయవాది బలశాని మోహన్ వ్యవహరిస్తు అవినీతికి బరితెగించారు. ఈ అవినీతి పై అధికారులను నిలదీయాల్సిన అధికార పార్టీ మండల అధ్యక్షులు, పీసీపల్లి పంచాయతీ టీడీపీ సమన్వయకర్తను అని చెప్పుకునే ఓ రిటైర్డ్ హెడ్ మాస్టర్ అవినీతిపరులకు అండగా నిలిచారు. రిటైర్డ్ హెడ్ మాస్టర్ విచారణ అధికారితో బహిరంగంగా అవినీతి జరిగింది వాస్తవమేనని, సర్పంచ్, అధికారులు ఇబ్బంది పడతారని, విచారణ మమ అనిపించాలని బహిరంగంగా కోరడం విస్మయాన్ని కల్గిస్తుంది. వైసీపీ నాయకులు వైసీపీ పాలనలో జరిగిన అవినీతి పై పూర్తి స్థాయి విచారణ జరిపి అక్రమార్కులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్‌లు అంటున్న తరుణంలో పీసీపల్లి పంచాయతీలో వైసీపీ నాయకులు చేసిన అవినీతికి ఇద్దరు టీడీపీ నాయకులు బహిరంగంగా మద్ధతుగా నిలవడం గమనార్హం. రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి ఉండదని, పీసీపల్లిలో ఇదేం రాజకీయం అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. అవినీతిని సహించను అని, అవినీతి చేసే వారు ఎవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అధికారులకు చెబుతున్న తరుణంలో పీసీ పల్లి కి చెందిన ఇద్దరు టీడీపీ నాయకులు షాడో సర్పంచ్ బలశాని మోహన్‌తో చట్టపట్టాలు వేసుకుని తిరగడమే కాక విచారణ అధికారి వద్ద బహిరంగంగా అవినీతిపరులను రక్షించాలని కోరడం స్థానికులను విస్మయానికి గురి చేసింది. (తరువాయి 4లో...)





# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి






పోలీసులు సమన్వయంతో పనిచేసి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. ముందుగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని చూడాలని పోలీస్ శాఖ వారికి సూచించారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ ప్రాంతంలో దిగి, తిరిగి కార్యక్రమం పూర్తయి వెళ్లే వరకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మంత్రి తెలిపారు. కందుకూరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు మంత్రికి ఆలయ నమూనాను , ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, నెల్లూరు నగర కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ, డి.ఎస్.పి బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ కే అనూష, ఇతర శాఖల ఉన్నతాధికారులు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# ముంపు వాసులను ముంచేసిన వైసీపీ ప్రభుత్వం





తెలుసుకున్నారు. గుండ్లకమ్మ ముంపు గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, పాఠశాలలు, దేవాలయాల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం.. ముంపు గ్రామాలను ఆదుకుంటుందని అభయమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... ఐదేళ్లు అధికారం అనుభవించినా... గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్వాసితుల మీద జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం కనీస కనికరం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తట్ట మట్టి పని కూడా చేయలేదని దుయ్యబట్టారు. ప్రాజెక్ట్ తో పాటు నిర్వాసితులను కూడా జగన్ రెడ్డి నట్టేట ముంచి గాలికొదిలేశాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేసిన తప్పులు.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాపాలుగా మారాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రంలో ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయానని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. గుండ్లకమ్మ నిర్వాసితుల సమస్యలు ఎప్పుడో పరిష్కారం అవ్వాల్సి ఉన్నా... వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో పనులు ఆలస్యమయ్యి... ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని వెల్లడించారు. గుండ్లకమ్మ నిర్వాసితులకు న్యాయం చేసి, వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా గొట్టిపాటి స్పష్టం చేశారు. అనంతరం యర్రబాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కాలనీ వాసులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను గొట్టిపాటి ఆదేశించారు.కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ అక్రమాలకు
# టీడీపీ నాయకుల మద్ధతు..!

**18న పనుల పై విచారణ :** పీసీపల్లి పంచాయతీలో జరిగిన అవినీతి పై శుక్రవారం డిఎల్‌పిఓ రికార్డులను పరిశీలించారు. వార్డు సభ్యులకు బదులు వారి భర్తలు పంచాయతీ తీర్మాణాల్లో సంతకాలు చేయడం పై డిఎల్‌పిఓ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులు కూడా అస్తవ్యస్తంగా ఉండడం, నిధుల కేటాయింపులో పంచాయతీ కార్యదర్శి, ఈఓఆర్‌డి నిబంధనలకు పాతరేయడం పై డిఎల్‌పిఓ హనుమంతరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలో జరిగిన పనుల పై ఫీల్డ్ విచారణ ఈ నెల 18న చేపట్టనున్నట్లు డిఎల్‌పిఓ విలేకరులకు తెలిపారు. పనులను స్వయంగా పరిశీలించి అక్రమాలు ఉంటే పూర్తి స్థాయి నివేదికను డిపిఓ ద్వారా జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్లు డిఎల్‌పిఓ తెలిపారు.

# జిల్లా అధ్యక్షుడు ప్రమాణ స్వీకారంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 14)
భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడిగా సెగ్గం శ్రీనివాసులు ప్రమాణ స్వీకరం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస వర్మ హాజరయ్యారు. ఈ ప్రమాణస్వీకార వేడుకకు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, వివిధ అసెంబ్లీల నుండి భాద్యతలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాలలో శ్రీ హర్షిణి విద్యార్థుల ప్రభంజనం



జి. ఈశ్వరి BA | ఎస్.కె. హాప్స BBA | జె. ఆదిలక్ష్మి BCA | టి. స్వప్నిక (BCOM) | టి. జయ వర్షిని BSC(MSCS)

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో జరిగిన 5వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి ఈ ఫలితాల్లో శ్రీ హర్షిణీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బీఎస్సీ (బీజెడ్‌సీ) విభాగంలో ఎస్‌కే ఆశాభాను 863/900 మార్కులతో ప్రథమ స్థానాన్ని, బి అనూష 854/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని వి. ఆశ్రియా 843/900 మార్కులతో మూడవ స్థానాన్ని సాధించారు. బీఎస్సీ (బీఎంసీ) విభాగంలో కె చంద్రిక 856/900 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఎం ప్రణవి 848/900. మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ఈ. దేవికా సౌమ్య 840/900 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బీఎస్సీ (అగ్రికల్చర్) విభాగంలో కె సింధుజ 825/900 మార్కులతో ప్రథమ స్థానాన్ని, బి వెంకటలక్ష్మి తిరుపతమ్మ 821/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బి. సాయి ప్రసన్న 808/900 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బీసీఏ విభాగంలో జె. ఆదిలక్ష్మి 840/900 మార్కులతో మొదటి స్థానాన్ని, యు. అర్చన 825/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, వి. వెంకట స్వాతి 817/900 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బీకాం విభాగంలో వై.స్వప్నిక 636/700 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఎం. కౌసల్య 632/700 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బి యశోద లక్ష్మి 618/700 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బీఎస్సీ( టీఎండబ్ల్యూ) విభాగంలో జి పూజిత 829/900 మార్కులతో మొదటి స్థానాన్ని, జి లక్ష్మి 828/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బీఎస్సీ (ఎంపీసీఎస్) విభాగంలో టి విజయలక్ష్మి 753/800 మార్కులతో ప్రథమ స్థానాన్ని, పి వైష్ణవి 749/800 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ఎస్‌కే అమీనా 746/800 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బీఎస్సీ(ఎంఎస్-సీఎస్) విభాగంలో టి జయ వర్షిని 769/800 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఏ వినీత 765/800 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, జి లావణ్య 762/800 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బీఎస్సీ (ఎంసీసీఎస్) విభాగంలో జి లోకేశ్వరి 720/ 800 మార్కులతో మొదటి స్థానాన్ని, బీఎస్సీ (ఆక్వా కల్చర్) విభాగంలో డీ సునీల 791/900 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు, జి త్రివేణి 789/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. బీబీఏ విభాగంలో ఎస్‌కే హాప్స 519/600, ఐ నందిని 519/600 మార్కులతో ప్రథమ స్థానాన్ని, పి సంతోష్ 505/600 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. బీఏ విభాగంలో గ్. ఈశ్వరి 487/600 మార్కులతో ప్రథమ స్థానాన్ని, కేఏ పాల్ 486/600 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ఎస్‌కే దినేష్ యామిన్ 482/600 మార్కులతో శృతి స్థానాన్ని సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ గోరంట్ల కవిత , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి, ఏవో యాంకర్ శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# మోడల్ స్కూల్ రోడ్డుకు మహర్ధశ
## రూ.2.30 కోట్లు మంజూరు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 14)
కనిగిరి మోడల్ స్కూల్ విద్యార్థులకు కష్టాలు తీరనున్నాయి. గార్లపేట రోడ్డు నుండి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న మోడల్ స్కూల్‌కు వెళ్ళాలంటే విద్యార్థులు పడిన బాధలు వర్ణణాతీతం. వైసీపీ

**KANIGIRI MUNICIPALITY**
**E-Procurement Tender Notice**
Roc.No. 275/2023-24/DMF/E1 Dt. 13-02-2025

| S.No | NIT No. | Name of The Work | Estimate (Rs.In lakhs) |
|---|---|---|---|
| 1 | 25/2024-25 | Kanigiri Municipality- DMFT- Construction of CC Road, Garlapeta Road to Model School Kanigiri Mandal, Prakasam District | 100.00 |
| 2 | 26/2024-25 | Kanigiri Municipality- DMFT- Construction of CC Road, from Kandukur Road to Garlapeta Road in Kanigiri Municipality | 130.00 |
| | | TOTAL | 230.00 |

Bid Document Download Start Date : 13-02-2025 at 01.00 P.M
Bid Document Download End Date : 01-03-2025 at 03.00 P.M
Last Date & Time for receipt of Bids : 01-03-2025 at 04.30 P.M
Price Bid Opening Date : 03-03-2025 at 11.00 A.M
Further details can be seen at 'e' Procurement Market Place in www.apeprocurement.gov.in officer inviting bids Commissioner, Kanigiri Municipality, Kanigiri, Andhra Pradesh.
Ph: 9440418982 **Sd/- Commissioner**, Kanigiri Municipality

పాలనలో అప్పటి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను రోడ్డు మంజూరు చేయాలని మా కష్టాలు తీర్చాలని, మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పలు మార్లు కోరారు. అయినా మాజీ ఎమ్మెల్యే బుర్రా వద్ద వారి ఆవేదన ఆయన చెవికెక్కలేదు. ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గెలిచిన వెంటనే తాత్కాలికంగా మెటల్ రోడ్డు వేయించారు. విద్యార్థులకు ఇబ్బందులు తొలగించారు. అయితే శాశ్వతంగా రోడ్డు వేయాలన్న సంకల్పంతో కందుకూరు రోడ్డులోని పాల కేంద్రం వద్ద నుండి కస్తూరి బా స్కూల్ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి రూ.2.30 కోట్లను మంజూరు చేయించారు. ఆ మేరకు మున్సిపల్ అధికారులు, టెండర్లు కూడా పిలవడం జరిగింది. మార్చి ఒకటి లోపు టెండర్లు దరఖాస్తు చేసుకవచ్చు. ఈ విద్యాసంవత్సరం ముగిసే లోపే మోడల్ స్కూల్ విద్యార్థులు సిసి రోడ్డు పై తిరిగే అవకాశం కల్పించాలనే కృతనిశ్చయంతో ఎమ్మెల్యే ఉగ్ర ఉన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అభినందనలు
## జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ మహమ్మద్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)
ముస్లింలకు రంజాన్ మాసం పరమ పవిత్రమైనది. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసం ఉంటూ దీక్ష ఆచరిస్తారు. మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారు. త్వరలోనే రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ముస్లిం ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగ విధుల నుంచి గంట ముందుగా వెళ్లేందుకు అనుమతి మంజూరు చేసింది. మార్చి 2 నుంచి 30వ తేదీ వరకు గంట ముందుగా వెళ్లేందుకు వెసులుబాటు కల్పించింది. అన్నిరకాల ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులకు ఈ వెసులుబాటు వర్తిస్తుందని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.అంతేగాక ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తరువాత మసీద్ మరమ్మతులకు ఆర్థిక సాయం,ఇమామ్,మౌజన్‌లకు జీతాలు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లుకు 382 కోట్ల రూపాయలు విడుదల చేయటం జరిగింది. గత ప్రభుత్వ 5 ఏళ్ల నుంచి ఏ ఒక్క కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయలు కూడా మంజూరు చేయలేకపోయారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు కావాల్సిన అన్ని పనులు చేస్తూ ఇదీ మంచి ప్రభుత్వం గా కొనసాగాలని కోరారు.

# రీ సర్వేలో తప్పులు జరగకుండా చేయాలి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 14)
జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ శుక్రవారం మండంలోని నందిపాలెంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రీ సర్వే ప్రస్తుతం ఏమి జరుగుతుంది ఎలా జరుగుతుంది అనే విషయం అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ ట్రూతింగ్‌కు నోటీసులు ఇచ్చారా అని అక్కడ ఉన్న ప్రజలను అడిగి ఉన్నారు. నోటీసు ఇచ్చిన రైతులను మీకు నోటీసు ఇచ్చి ఉన్నారా అనే విషయం అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు రే సర్వే జరుగుతున్నప్పుడు మీరు కచ్చితంగా భూమి వద్దకు హాజరై మీ యొక్క సమస్యలను చెప్పుకోవలసిందిగా సూచించారు. రీ సర్వేలో 4 టీంలు వర్క్ చేయాలని ఆదేశించారు. రీ సర్వేలో ఎటువంటి తప్పులు జరగకుండా చేయవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన అపిసెట్టి ఉదయ్ శంకర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)

భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకరం చేసిన సెగ్గం శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర ఉక్కు సహాయ మంత్రి భూపతి శ్రీనివాసవర్మ తో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్య క్రమంలో జిల్లా నుండి వివిధ అసెంబ్లీల నుండి బాధ్యతలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావును కలిసిన ఎపిటీఎఫ్ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 14)

కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావును మండల ఎపిటీఎఫ్ నాయకులు శుక్రవారం శీలంవారిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కదిరి పెద్దల్లుడు విష్ణు స్వరూప్ అకాలమరణం బాధాకరమని సానుభూతి వ్యక్తంచేశారు. అనంతరం విద్యారంగం అభివృద్ధికి ఎపిటీఎఫ్ సంఘం బలోపేతానికి తమసహకారం అందించాలని తెలిపి మండలంలో పాఠశాలల విలీన ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని ఎమ్మెల్యేగా ఉన్నపుడు నియోజకవర్గ అభివృద్ధికి చేసినకృషి చారిత్రాత్మకమని అన్నారు. అదేవిధంగా శీలంవారిపల్లెలో జూనియర్ కళాశాల ఏర్పాటుతో ఆర్థికస్థోమత లేక చదువు మానుకున్న పిల్లలకు ఉచితంగా సొంత ఖర్చుతో అన్నివసతులు కల్పించడం గొప్పవిషయమని తెలిపి పలువిషయాలు చర్చించారు. ఈ సందర్భంగా కదిరిబాబురావును కలిసిన వారిలో ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, తోట శ్రీనివాసులు, జె.యస్ ఆనంద్ బాబు, జి రామకృష్ణ, డి సుబ్బారాయుడు, అహ్మద్, సీఆర్పీ సతీష్, రమేష్, పలువురు ఉన్నారు.

## సైన్స్‌లో ఎంబీఐపీసీ లాగే ఆర్ట్స్‌లో సీహెచ్ఈసీ గ్రూప్ ప్రారంభించాలి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 14)

న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో తెస్తున్న మార్పులలో భాగంగా నూతనంగా సైన్స్ విద్యార్థులకు ఎంబైపీసీ ఎలా ప్రారంభిస్తున్నారో అదే మాదిరిగా సీహెచ్ఈసీ గ్రూప్ ఆర్ట్స్ విద్యార్థులకు ప్రారంభిస్తే బహుళ ప్రయోజనం చేకూరుతుంది. సీఈసీ గ్రూప్ చదివే విద్యార్థులకు ప్రతీ పోటీ పరీక్షలకు అనగా సివిల్స్, పబ్లిక్ సర్వీస్ కమిషన్,ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, గ్రూప్స్ తదితర పరీక్షలకు చరిత్ర సబ్జెక్టు ఎంతో ఉపయోగ పడుతుంది. అలాగే హెచ్ఈసి గ్రూప్ చదివే విద్యార్థులకు కామర్స్ సబ్జెక్టు భవిష్యత్తులో సీఏ చేసి చార్టెడ్ అకౌంటెంట్లుగా, మేనేజ్మెంట్ కోర్సులు చేయడానికి, బీఎస్ఆర్‌బీ పరీక్ష రాయడం ద్వారా బ్యాంకు ఉద్యోగాలలో త్వరగా స్థిరపడడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరం నుండి సీహెచ్ఈసీ గ్రూపు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని చరిత్ర జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గారపాటి గోపీచంద్ ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేంపల్లి రామమోహన్‌రెడ్డి విన్నవించారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం చట్టరీత్యా నేరం

బాపట్ల పట్టణ టౌన్ సిఐ రాంబాబు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 14)

బాపట్లలోని కూరగాయల మార్కెట్ వద్ద ఓవర్ బ్రిడ్జి క్రింద బెల్ట్ షాప్ ఉండడం వలన ప్రజలు ఆ షాపు నందు విక్రయించి అక్కడే ఆయా ప్రాంతాల్లో తాగడం మత్తులో దొర్లాడడం పడుకోవడం వలన కూరగాయల మార్కెట్ ప్రాంతం మొత్తం తాగుబోతులు సంచరించడం వలన ప్రజలకు ఇబ్బందికరంగా మారినందున, వెంటనే పట్టణ సీఐ రాంబాబు తన సిబ్బందితో కలసి తగిన చర్యలు తీసుకొని ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించడం జరిగింది. ఇక నుంచి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడటం మా బాధ్యత అని నిరూపించారు.

# ఎన్నికల్లో చెప్పిన విధంగా స్కీమ్స్ అమలు చేస్తున్న ప్రభుత్వం

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)



ఎన్నికల సమయంలో చెప్పిన ప్రకారం తమ ప్రభుత్వం స్కీమ్స్ అమలు చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వెల్లడించారు. ఒంగోలులో దామోదరం సంజీవయ్య జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఒక ఏడాది అమ్మ ఒడి నిలిపి వేసిందని, తాము ఎంత మందికి ఇస్తామని ప్రకటించామో అంతమందికి ఈ విద్యా సంవత్సరం పూర్తికాగానే ఇస్తామని తెలిపారు. జగన్ నీకు సిగ్గు అనేది ఒకటుంటే మాట్లాడటానికి అర్హత ఉంటుందని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం ఎవరిని అక్రమ అరెస్టులు చేయడం లేదని, కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం లేదని మంత్రి స్వామి స్పష్టం చేశారు. కంప్లయింట్ చేసిన వ్యక్తిని కూడా కిడ్నాప్ చేసి తప్పుడు స్టేట్మెంట్ వంశీ ఇప్పించారని విమర్శించారు. నేరం చేయడమే గాక వ్యవస్థలను కూడా మేనేజ్ చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందని మంత్రి స్వామి తెలిపారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కందుకురులో జరిగే కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మూడు సెంటర్లలో విద్యార్థులకు ఐఐటి, నిట్ కోచింగ్ ఇప్పిస్తున్నట్లు మంత్రి స్వామి తెలిపారు. గత ఏడాది ఎంబిబిఎస్, ఎన్ఐటి, ఐఐటిల్లో సీట్లు సాధించారన్నారు. నిన్న ప్రకటించిన జేఈఈ మెయిన్స్‌లో కూడా చాలా మంది విద్యార్థులు సీట్లు సాధించారని తెలిపారు. భవిషత్‌లో పేద పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సూచనల మేరకు మూడు సెంటర్లను పదికి పెంచుతున్నట్లు చెప్పారు. ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండలో కూడా సెంటర్ ఏర్పాటు కానున్నట్లు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు మార్చిలో రుణాలు

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ బిల్లుల క్లియరెన్సూ మార్చిలోనే

### దళిత నేత నీలం నాగేంద్రకు తెలిపిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ స్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రుణాలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు రిలీఫ్ మార్చిలో ఇస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావుకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన దివంగత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వామి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామితో దళిత నేత నీలం నాగేంద్రరావు ఎస్సీ ఎస్టీల సమస్యలపై చర్చించారు. రాష్ట్రమంతా బీసీలు, ఈబీసీలు రుణాల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని, ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ప్రభుత్వం ఇంకా అవకాశం కల్పించలేదని నాగేంద్ర ప్రస్తావించారు. అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసుల్లో బాధితులకు రిలీఫ్ సక్రమంగా ఇవ్వటం లేదన్నారు. 2023లో నమోదైన కేసులకు సైతం ఈరోజు వరకు రిలీఫ్ ఇవ్వలేదన్నారు. 90 రోజుల్లో బాధితులకు రిలీఫ్ ఇవ్వాల్సిన కేసుల్లో సైతం సంవత్సరాల తరవున రిలీఫ్ రావటం లేదన్నారు. రెండు కోట్ల రూపాయల నిధులతో కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరుతో స్మృతి వనం ఏర్పాటు చేసేందుకు జగన్ ప్రభుత్వం తేదీ 05-07-2022 న జీవో ఇచ్చిందన్నారు. ఎంతోకాలంగా దళితులు కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. 2021 అక్టోబర్ 17న ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంజీవయ్య నివసించిన ఇంటిని స్మారక భవనంగా ఏర్పాటు చేసేందుకు కోటి రూపాయలు విరాళం ప్రకటించారని, కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు పెడతామని హామీ ఇచ్చారన్నారు.

**ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం : మంత్రి స్వామి**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఎస్సీ ఎస్టీ రుణాలు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకునేలా, ఎస్సీ,ఎస్టీ యాక్ట్ రిలీఫ్ నిధుల్ని కేంద్ర ప్రభుత్వం చెల్లించేలా ఇప్పటికే మాట్లాడామన్నారు. సంజీవయ్య స్మృతి వనం ఏర్పాటుకు జగన్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ తనకు ఇవ్వాలని మంత్రి నాగేంద్రను కోరారు. నాగేంద్ర మంత్రికి జీఓ పంపారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదువుకొని, రాజకీయంగా రాణించి అతి చిన్న వయసులో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్రమంత్రిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన సంజీవయ్య సేవలను గుర్తుంచుకునేలా కూటమి ప్రభుత్వం స్మృతి వనం ఏర్పాటు చేస్తుందని మంత్రి స్వామి నాగేంద్రకు తెలిపారు. మంత్రి స్వామిని కలిసిన వారిలో, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, కసుకుర్తి రాజు, తదితరులు ఉన్నారు.

# నాడు అధికారమదంతో వైసిపి నేతలు చేసిన పాపాలకు నేడు శిక్ష

### ఇవి కక్ష సాధింపులు అనడం మూర్ఖత్వం

### తాటిపత్రి చంద్రశేఖర్‌కి విషయ పరిజ్ఞానం తక్కువ వితండవాదం ఎక్కువ

### వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 14)

అధికారమదంతో నాడు వైసీపీ నేతలు చేసిన అరాచకాలు అక్రమాలు దౌర్జన్యాలు, పాపాలకు నేడు శిక్ష అనుభవిస్తున్నారని, ఇవి కక్ష సాధింపులు ఎలా అవుతాయని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ధ్వజమెత్తారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నాడు వైసీపీ నాయకుల బరితెగింపు రాజకీయాలకు నేడు మూల్యం చెల్లించుకుంటున్నారు. అరాచకాలు చేసి అరెస్టులు చేస్తే ముసలి కన్నీరు కారిస్తే అబద్దాలు నిజాలైపోవు. నాడు గన్నవరం ఎమ్మెల్యేగా వంశీ చేసిన అరాచకాలు, అక్రమాలు అన్ని ఇన్ని కావు. వంశీ గన్నవరం టిడిపి కార్యాలయంపై పట్టపగలు రౌడీ మూకల్ని పంపి దాడి చేయించి మా నేతల వాహనాలు తగులబెట్టింది దేశం మొత్తం చూసింది. కానీ ఇది తాడిపత్రి చంద్రశేఖర్ కి కనిపించకపోవడం విడ్డూరం. చంద్రశేఖర్ కి విషయ పరిజ్ఞానం తక్కువ, వితండవాదం ఎక్కువ. మైక్ ముందు ఉంది కదా ఇష్టానుసారం మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ కిడ్నాప్స్, బెదిరింపులకు పాల్పడితే అరెస్ట్ చేయరా ? జగన్ రెడ్డి పాలనలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయి. రాష్ట్రంలోని సహజ వనరుల లూటీ చేసి ప్రజలను దోచుకున్నారు. ప్రభుత్వ భూములను,ప్రజల ఆస్తుల్ని సైతం కొట్టేశారు. వైసీపీ హయాంలో పుల్లలచెరువు మండలం సిద్దినపాలెంలో సుబ్బయ్య అనే వైసిపి నాయకుడు ఏకంగా గ్రామాన్ని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుని తాకట్టు పెట్టి బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నాడు. దీన్ని ప్రశ్నించిన వారిని గ్రామం నుంచి వెలివేసాడు. ఇలాంటి వ్యక్తిని అరెస్ట్ చేయకుండా సన్మానాలు చేస్తారా ? ఇలాంటి కబ్జా కోరులు, రౌడీ మూకల్ని వెనకేసుకురావడానికి చంద్రశేఖర్ కి సిగ్గనిపించడం లేదా? తప్పు చేసిన వారిని అరెస్ట్ చేస్తే కులం అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తారా? వైసిపి పాలనా కాలంలో అధికార మదంతో చేసిన ప్రతి అహంకారపూరిత చర్యలకు తప్పక మూల్యం చెల్లించుకుంటారు. తప్పు చేసిన వారెవరు తప్పించుకోలేరని ఎరిక్షన్ బాబు అన్నారు.

## ఇంచార్జ్ తహశీల్దార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సింగా ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 14)

యర్రగొండపాలెం నూతన మండల రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నలగాటి మల్లికార్జున నాయుడు ఎర్రగొండపాలెం నియోజకవర్గం ఎస్సీ నాయకుడు సింగా ప్రసాద్ గౌరవంగా కలిసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుడు సింగా ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ఉన్న భూమి సమస్యలను తన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఎమ్మార్వో మల్లికార్జున నాయుడు ఏ సమస్య అయినా పరిష్కరించే దిశలో ప్రయత్నం చేస్తానని తెలిపాడని సింగా ప్రసాద్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో కృపాదానం నరసయ్య పలువురు పాల్గొని నూతన మండల రెవెన్యూ అధికారి శుభాకాంక్షలు తెలిపారు.

# 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)

కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21వ తేదీన స్థానిక ఒంగోలులోని యన్.టి.ఆర్ కళాక్షేత్రం, ఆర్.డి.ఓ ఆఫీస్ ప్రాంగణం నందు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకల్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు డా.నూనె అంకమ్మరావు,ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.వి.ఆర్.మూర్తి ముఖ్య అతిథిగా,జనసేన నాయకులు,రవి శంకర్ గ్రూప్ ఛైర్మన్ కంది రవిశంకర్ విశిష్ట అతిథిగా, సాహితీపోషకులు వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య)నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, ప్రముఖ సాహితీవేత్త, సరస్వతీపుత్ర డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం)రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ , ప్రముఖ కవి గుండ్లపల్లి రాజేంద్ర ప్రసాద్,నరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ( నెల్లూరు), చందనకవి పోతుల పెదవీరనారాయణ,శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, సాహితీ పోషకులు ఓరుగంటి ప్రసాద్ తదితరులు గౌరవ అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సభలో కర్నూలు జిల్లా రచయిత గద్వాల సోమన్న రచించిన "పిల్ల తెమ్మెరలు" అనే బాల గేయాల గ్రంథ ఆవిష్కరణ ఉంటుందని, ఈ సందర్భంగా అనేక రంగాల్లో కృషి చేస్తున్న వివిధ జిల్లాల కవులు, కళాకారులు, సామాజిక సేవారంగ ప్రముఖులు 32 మందికి తెలుగు భాషా విశిష్ట సేవా సత్కార కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యాస రచన,వేషధారణ పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవంతో పాటు చందూ డ్యాన్స్ అకాడమీ చిన్నారులచే నృత్య ప్రదర్శన ఉంటుందని, కోవెలకుంట్ల బాలకోటయ్య,తన్నీరు బాలాజీ,బీరం అరుణ,జి.వి. శేషగిరిరావు,కందుల మధులు నిర్వహణ సహకారాన్ని అందిస్తారని వారు తెలిపారు.

**తెలుగు భాషా విశిష్ట సేవా సత్కార గ్రహీతలు**

గోవిందరాజుల సుభద్రాదేవి, సయ్యద్ నజ్మా షమ్మీ, అప్పలాపురం భారతి, తోట సులోచన కూని అంకబాబు (నెల్లూరు) చంద్రమౌళి నాగమహాలక్ష్మి (ఏలూరు) దినవహి సత్యవతి, పింగళి భాగ్యలక్ష్మి, వత్కంఠం పద్మావతి, ప్రత్తిపాటి సుభాషిణి, నల్లాంచక్రవర్తుల సుధా మైథిలి (గుంటూరు), సామినేని శైలజ, ఆలపాటి సత్యవతి, కోపూరి పుష్పాదేవి, వాసాల శ్రీ ఉమామహేశ్వరి (విజయవాడ), గొట్టుముక్కల నాసరయ్య (త్రిపురాంతకం), చంద్రమౌళి నాగమహాలక్ష్మి (ఏలూరు), యు వి రత్నం, యస్ వి శివకుమారి, మిడసల మల్లికార్జునరావు, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, శింగరాజు శ్రీనివాసరావు, గౌరిజవోలు వెంకట రామయ్య, నూకతోటి శరత్ బాబు, నాళం నరసమ్మ, సిహెచ్ ఉదయ జానకి, ఏల్చూరి అనంతలక్ష్మి, కమ్మి శెట్టి శైలజ, డాక్టర్ తిమ్మిరి రవీంద్ర, పాలూరి శివ ప్రసాద్, చుండూరి శ్రీనివాసరావు (ఒంగోలు), దాసరి ఝాన్సీరాణి (మార్కాపురం), చిరుతోటి బాలకోటయ్య (లింగసముద్రం) తదితరులు ఉన్నారు.

# అవయవదానం చేసిన భూమిక కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 14)



అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గంలోని తలుపుల గ్రామంలో...ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి మేనకోడలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయి తన అవయవదానంతో 6 మందికి ప్రాణ దానం చేసారు. మరణించిన డాక్టర్ భూమిక చిత్రపటానికి నివాళులర్పించారు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి. వివరాలలోకి వెళితే ఇటీవల హైదరాబాద్ నార్సింగ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యువ డాక్టర్ కుమారి భూమిక హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్‌కి గురయ్యారు. ఎంబీబీఎస్ చివరి సంవత్సరంలో భాగంగా హౌస్ సర్జన్‌గా సేవలందిస్తున్న.. డాక్టర్ భూమికకు..మొదటి నుంచి సేవా భావం ఎక్కువ. చిన్నప్పటి నుంచి చదువులో మంచి ప్రతిభ కనబరిచేది. తల్లిదండ్రులకు ఏకైక కుమార్తె కావడంతో.. అల్లారుముద్దుగా పెరిగింది. భూమికకు బ్రెయిన్ డెడ్ కావడంతో అపస్మారక స్థితిలో ఉన్న కన్న కూతురిని తిరిగి దక్కించుకోవడం సాధ్యం కాదని, తెలిసి దుఃఖ సాగరంలో ఉన్న.. ఆమె తల్లిదండ్రులు, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి , డాక్టర్ భూమికకు ఉన్న సేవా గుణం, ఆశయాలను గుర్తుకు తెచ్చుకొని, ఆమె గుండె, ఊపిరితిత్తులు,రెండు కిడ్నీలు,లివర్, కళ్ళను దానం చేసేందుకు ముందుకొచ్చారు. చనిపోతూ కూడా 6 మంది ప్రాణాలు కాపాడిన డాక్టర్ భూమిక.. ప్రజల మనసులు, గుండెల్లో సజీవంగా నిలబడిందని చంద్రశేఖర్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఒక్కోగానొక్క కూతురు మరణించే స్థితిలో ఉండడాన్ని చూస్తూ బరువెక్కిన హృదయంతో సైతం ఇంత పెద్ద నిర్ణయం తీసుకున్న డాక్టర్ భూమిక కుటుంబ సభ్యుల నిర్ణయం సమాజానికి స్ఫూర్తిని ఇస్తుంది. భూమిక మృతిని వారి కుటుంబ సభ్యులు ఎవ్వరు ఇప్పటికి జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ సందర్భంగా కృష్ణ ,గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, ఉద్యోగ సంఘ నాయకులు కాకర్ల వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు,ప్రైవేట్ స్కూల్స్ నేతలతో కలిసి, డాక్టర్ భూమిక చిత్రపటానికి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులర్పించారు. భూమిక కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని చంద్రశేఖర్‌రెడ్డి ప్రార్థించారు.



## దార్శనికుడు "దామోదరం సంజీవయ్య" కు ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)

సీవిన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి కార్యక్రమం నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. తొలుత దివంగత సంజీవయ్య చిత్రపటానికి సాహిత్య సాంస్కృతిక కళారంగ ప్రతినిధులు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మిడసల మల్లికార్జునరావు, కనుమాల రాఘవులు మాట్లాడుతూ తన చివరి క్షణం వరకు బడుగు బలహీన వర్గాల కోసం, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కోసం పాటుపడిన దార్శనికుడు, దళిత జాతి ఆణిముత్యం, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అని అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగభైరవ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో సెంటు భూమి, కారు, బ్యాంక్ బ్యాలెన్స్ ఉంచుకోని నిరాడంబర జీవిగా ఆయన రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వంశధార, రాయలసీమలో గాజులదిన్నె, గుంటూరు జిల్లాలో పులిచింతల ప్రాజెక్టులను నిర్మించి లక్షలాది బంజరు భూములను బంగరు భూములుగా మలిచారన్నారు. శ్రీకృష్ణదేవరాయ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ తొలిసారిగా వృద్ధాప్యపు పెన్షన్, అవినీతి నిరోధక శాఖ, లా కమిషన్ ఏర్పాటు వంటివి చేయడమే కాకుండా నాటి సామాజిక ఆర్థిక స్థితిగతులను బట్టి బోయలను, కాపు, తెలగ బలిజలను బీసీలలో చేర్చిన ఘనత సంజీవయ్య గారిదేనని అన్నారు. విశ్రాంత ఆదాయపు పన్ను శాఖ అధికారి మెడబలిమి సాంబశివరావు మాట్లాడుతూ కవి, రచయిత, మధుర గాయకుడు గా భారతీయ సంస్కృతిని అణువణువునా నింపుకున్న నిరాడంబరుడు, ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిగా దామోదర సంజీవయ్య తక్కువ కాలంలోనే అనంతమైన పేరు ప్రఖ్యాతులు గడించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సాహిత్య సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, అంగలకుర్తి ప్రసాద్, కొప్పోలు వెంకటేశ్వర్లు, గుంటూరు సత్యనారాయణ, పెద్దిశెట్టి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కందుకూరు పర్యటన

## కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడాలి

### సిపిఎం ఆకాంక్ష




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 14)

స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం కందుకూరుకు వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కందుకూరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధికి దోహదపడాలని, ఆ దిశగా అడుగులు వేసి, చర్యలు చేపట్టాలని సిపిఎం శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. కందుకూరు నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం. పారిశ్రామికవంతంగా అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి నేటికి ఉంది . ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఈ ప్రాంతం నుండి ఎంతమంది ప్రజా ప్రతినిధులు ఎన్నికైనా , కందుకూరు నియోజకవర్గంను సమగ్రంగా అభివృద్ధి చేయడంలో వెనకబడినదని సిపిఎం పేర్కొంది. గత ప్రభుత్వం కందుకూరు ప్రాంతాన్ని నెల్లూరు జిల్లాలో చేర్చి, ప్రజలను ఇక్కట్లు పాలు చేసింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు, కందుకూరు నియోజకవర్గాన్ని వెంటనే ప్రకాశం జిల్లాలో కలుపుతానన్న హామీ ని అమలు చేయాలని సిపిఎం తన వినతి పత్రంలో పేర్కొంది. సోమశిల ప్రాజెక్టు నుండి రాళ్లపాడు కు వచ్చే నీటి కాల్వను వెడల్పు చేసి 1.5 టిఎంసి ల నీటిని విడుదల చేయాలని, రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువను పొడిగించి ఆ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని, రాళ్లపాడు అభివృద్ధికి బడ్జెట్ లో పది కోట్ల రూపాయలు కేటాయించాలని, గుడ్లూరు మండలం చిన్న లాటరిపి గ్రామంలో హార్టికల్చర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, కందుకూరుకు ఉత్తర వైపు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ట్రాఫిక్‌ని నియంత్రించాలని, కందుకూరు ఏరియా ఆసుపత్రిని అన్ని సౌకర్యాలతో కూడిన జిల్లా ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, రామాయపట్నం పోర్టు లో స్థానిక యువతి, యువకులకు ఉద్యోగ కల్పన కోసం, నైపుణ్యం పెంచడం కోసం కందుకూర్‌లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేయాలని, పరిశ్రమల కోసం అవసరమైన భూములను మాత్రమే సేకరించాలని, కార్పొరేట్ ల ప్రయోజనాల కోసం ఎక్కువ భూములు సేకరించి, ఇక్కడున్న ప్రజలను కూలీలుగా మార్చవద్దని, 2013 చట్టం ఆధారంగా భూసేకరణను జరపాలని వారి వినతి పత్రంలో పేర్కొన్నారు. చేవూరు, రావూరు, సాలిపేట, ఏలూరుపాడు గ్రామాలలో బలవంతపు భూసేకరణ ఆపాలని కోరారు. రామాయపట్నం పోర్టు నిర్వాసిత గ్రామాలైన, ఆవులవారి పాలెం మొండివారిపాలెం గ్రామాలలో, బడి, గుడి, మౌలిక వసతులు కల్పించాలని, మత్స్యకారుల వేటకు జెట్టి ఏర్పాటు చేయాలని, కర్లపాలెం గ్రామస్తులకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, చేవూరు దళిత రైతుల భూములకు నష్ట పరిహారం చెల్లించాలని, మోపాడు రిజర్వాయర్ నుండి వలేటివారిపాలెం మండలానికి సప్లై ఛానల్ ఏర్పాటు చేసి అన్ని చెరువులకు నీటితో నింపాలని, కందుకూరు నియోజకవర్గంలోని ప్రజలకు వాహనాల రాకపోకలకు అసౌకర్యం కలగకుండా, వాగులపై, ఎలికేరు, మన్నేరు, పాలేరు ప్రవాహాలు దగ్గర బ్రిడ్జిలు నిర్మించాలని, కందుకూరు తహసిల్దార్ వారి కార్యాలయంలో పెట్రోల్ బంక్ నిర్మాణ ప్రయత్నాలను విరమించుకోవాలని, చిన్న పవని విత్తన క్షేత్ర భూములను భూమిలేని పేదలకు 540 ఎకరాలు పంపిణీ చేయాలని, ఉలవపాడు,గుడ్లూరు, లింగసముద్రం మండలాల్లో అన్యాక్రాంతమైన ఎస్సీ ఎస్టీ భూములను సర్వే చేసి, ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తిరిగి నిరుపేదలకే పంపిణీ చేయాలని, పండ్ల తోటలు విస్తారంగా ఉన్న ఉలవపాడు లో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, డ్వాక్రా మహిళలకు వివిధ రకాల ఉత్పత్తుల తయారీకి కందుకూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి డ్వాక్రా బజార్ నిర్మించాలని, కందుకూరు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయాలని, టి ఆర్ ఆర్ డిగ్రీ, జూనియర్ కాలేజీకి అనుబంధంగా ఎస్సీ ఎస్టీ కాలేజీ బాలుర హాస్టల్ కి నూతనబిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని, ఉలవపాడు లో డిగ్రీ కాలేజీ జూనియర్ కాలేజీకి అనుబంధంగా ఎస్సీ ఎస్టీలకు హాస్టల్ ఏర్పాటు చేయాలని, బిపిసిఎల్ రిఫైనరీ అనుబంధ పరిశ్రమకు సంబంధించిన కోర్సులను, ఆఫీసులను కందుకూరు కేంద్రంగా ప్రారంభించాలని సిపిఎం పార్టీ వినతిపత్రంలో పేర్కొంది. ఈ సమస్యలను దశలవారీగా పరిష్కారం చేసినట్లయితే కందుకూరు నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తుందని సిపిఎం పార్టీ పేర్కొంది. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారు చొరవ తీసుకొని ముఖ్యమంత్రి గారితో మాట్లాడి కందుకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్. ఏ గౌస్, సిపిఎం గుడ్లూరు, ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు జివిబి కుమార్ , సిపిఎం నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా, ఎస్ పవన్ కుమార్, డిఎం రాయుడు, పొందూరి కొండమ్మ, పద్మావతి ప్రభుత్వాన్ని కోరారు.

## సేవా భావం పెంపొందేలా రాణా ప్రమోద్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 14)

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తనయుడు, కృష్ణ చైతన్య విద్యాసంస్థల యంగ్ అండ్ డైనమిక్ డైరెక్టర్ పర్వతరెడ్డి రాణా ప్రమోద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నెల్లూరు జీ జీ హెచ్ లో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాల దర్గామిట్ట బాయ్స్ హాస్టల్ క్యాంపస్ విద్యార్థులు పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. దర్గా మిట్ట కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో..మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. రాణా ప్రమోద్ రెడ్డి సారథ్యంలో ..కృష్ణ చైతన్య కళాశాల .. అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుంది అని తెలిపారు. ప్రస్తుత అకాడమిక్ విద్యలో విద్యార్థులు వారి నైపుణ్యాలు మెరుగుపరచుకొని చదువుకునే విధంగా.. విద్యా ప్రణాళికలు రూపొందించి.. విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించే దిశగా విద్యార్థుల ప్రగతికి రాణా ప్రమోద్‌రెడ్డి కారణమవుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డీన్లు రామాంజనేయులురెడ్డి, రామ్ గోపాల్‌రెడ్డి, పాయసం రమేష్, ప్రిన్సిపాల్ ఉమారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, శ్రీను, ఏడుకొండలు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.









## ఉలవపాడులో పోషణ బీ పడాయి భీ కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 14)

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ హైస్కూల్లో గురువారం నుండి 3 రోజులు బాల్య రంభ సంరక్షణ, విద్యపై ప్రత్యేక దృష్టి సాధించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన కార్యక్రమం పోషణ్ భీ, పడాయి భీ కార్యక్రమం గురించి సిడిపిఓ టి.అరుణ వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉలవపాడు మండల నందలి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఎంఈఓ రమణయ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు పోషణ కేంద్రాలు మాత్రమే గాక, విద్యను కూడా అందించే కేంద్రాలుగా తయారు చేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యంగా పనిచేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండలం సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంభంలో దారుణ హత్య

## శరీర భాగాలను ముక్కలుగా నరికి

### గోనె సంచులలో కుక్కి సైడు కాలువలో పడేశారు





(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 14)

కంభం పట్టణంలో దారుణం జరిగింది. మేదర వీధిలో కన్న కొడుకు శ్యామ్ (35)ను కన్నతల్లి సాలమ్మ ఓ ఆటో డ్రైవర్ మోహన్‌తో కలిసి హత్య చేయించింది. అనంతరం శరీర భాగాలను ముక్కలకు ముక్కలుగా నరికి మేదర బజారు సమీపంలోని పంట కాలువ వద్ద 3 గోన సంచుల్లో కుక్కి పడవేశారు. తర్వాత ఏమీ జరగనట్లు ప్రశాంతంగా ఉండిపోయారు. సాలమ్మ పెద్ద కొడుకు సుబ్రమణ్యం తన తమ్ముడిని ఆస్తికోసం ,తన తల్లి సాలమ్మ ఆటో డ్రైవర్ మోహన్ తో కలిసి హత్య చేసినట్లుగా పోలీసులకు చెప్పడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు శరీర భాగాలు పడవేసిన ప్రాంతానికి వెళ్లి శరీర భాగాలను గుర్తించారు. తల్లి సాలమ్మ, ఆటో డ్రైవర్ మోహన్‌తో పాటు శ్యామ్ పెద్దన్న అయిన సుబ్రహ్మణ్యాన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితులు చెబుతున్న కారణాలు పొంతన లేకపోవడంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఆస్తి తగాదాల నేపథ్యంలో హత్య జరిగినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## యువత జోష్, కేరింతలు మధ్య సందడిగా సాగిన పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డి జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 14)

నెల్లూరులో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తనయులు కృష్ణ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ రాణా ప్రమోద్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు పీసీఎస్ఆర్ యూత్ శ్రీను, తౌఫిక్, రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సందడిగా సాగాయి. ఈ సందర్భంగా యువత కేరింతల మధ్య రాణా ప్రమోద్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి యువత పెద్ద సంఖ్యలో హాజరై రాణా ప్రమోద్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి

## మాజీ వ్యవసాయ శాఖ మంత్రి,సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 14)**

రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కిసాన్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన రైతులు ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ తాను స్వయంగా రైతు బిడ్డని రైతుల సమస్యలను తనకు తెలుసునని రైతుల సమస్యల పట్ల ఎల్లవేళలా పోరాడుతున్నానన్నారు. తాను వ్యవసాయ శాఖ




మంత్రిగా ఉన్నప్పుడు రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టి రైతుల అభ్యున్నతి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతులను నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు రైతు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తాను అధికారంలో ఉన్న లేకపోయినా పరిష్కార దిశగా కృషి చేస్తూనే ఉన్నానన్నారు. కానీ ప్రభుత్వం ఎంత రైతుల కోసం కృషిచేసిన రైతుల్లో యూనిటీ లేదన్నారు. తాను ఎప్పటికీ ఎప్పటికీ రైతుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం రాజీ పడేదే లేదన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం హయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు పెద్దపీట వేసి ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 48 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఇప్పుడే కోతల మొదలయ్యాయని రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రైతులకు ఆయన భరోసా ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం ఎంత కృషి చేస్తున్న రైతులు దోపిడీకి గురి అవుతున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆధునిక పరికరాలతో రైతులకు సంబంధించిన వివిధ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్వయంగా ఆ స్టాల్స్ అన్ని పరిశీలించి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ రైతు కిసానమేలకు దక్షిణ మండలం నుంచి ఐదు జిల్లాల రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు వివిధ రకాల డిపార్ట్మెంటల్ నుంచి సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొని ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వ్యవసాయ పరిశోధన సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యవసాయ పరిశోధన విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సర్ డాక్టర్ డి దామోదర్ నాయుడు తోపాటు పీవీ సత్యనారాయణ డాక్టర్ సుమతి తోపాటు అనేకమంది శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు హాజరైన రైతులకు అతిథులకు ఆకట్టుకున్నాయి.









# చెంచుపాముల కాలనీలో డోర్ టు డోర్ కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 14)**

ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవ అధికార సంస్థ వారి ఉత్తర్వుల మేరకు యర్రగొండపాలెం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని చెంచుపాముల కాలనీలో శుక్రవారం డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విభిన్నమైన అంగవైకల్యం కలిగిన వారిని గురించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరించారు. వ్యాధి చికిత్సల గురించి చెప్పారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేశారు. అన్ని విధాలుగా అర్హులై ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సంక్షేమ పథకాలు అందని ఎడల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించవచ్చునని తెలపారు. న్యాయ సేవ అధికార సంస్థ ప్రజలకు ఎప్పుడూ సేవ చేయడానికి సిద్ధంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని, అటువంటి వారిపై తగు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న సౌకర్యాల పట్ల ఆరా తీశారు. చిన్నారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం కోర్టు న్యాయవాధి గుండారపు గాలేశ్వరరావు, లీగల్ వాలంటీర్ షేక్ వలీసాహెబ్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పాలంకయ్య, మహిళా పోలీస్ రాధాదేవి, అంగన్వాడీ టీచర్ శాంతిబాయి, తదితరులు పాల్గొన్నారు.


# జిల్లా సెక్రటరీగా ఎన్నికైన జానకి రఘుని కలిసిన ఎస్సీ పాలెం యువకులు





**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 14)**

వైసీపీ ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరిగా ఎన్నికైన పుల్లలచెరువు మండల వైసిపి నాయకులు కొర్లకుంట జానకి రఘుని ఆయన స్వగృహంలో శుక్రవారం



పుల్లలచెరువు పంచాయతీకి చెందిన ఎస్సీ పాలెం యువకులు కలిసి ఘనంగా సన్మానించారు. పార్టీకి చేసిన సేవకు అధిష్టానం గుర్తించి ఈ పదవి ఇచ్చిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో గొప్ప పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. జిల్లా సెక్రెటరీని కలిసిన వారిలో జిల్లా ఎస్సీ సెల్ మెంబర్ లింగంగుంట్ల ప్రసాద్, వీరదాసు సుబ్బయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు, లింగంగుంట్ల గాలి కోటయ్య, ఆరేవుల ఏసేబు, చిరదల దానయ్య, లింగంగుంట్ల వెంకటేష్, చిరుదల అశోక్, ఆరేవుల గ్లాడ్ సన్, నార్నపాటి ఎలీషా, చిరదల చిన్నోడు, బడిపాటి జగన్ (వెంకటేష్), గాడికోయ్య మణిబాబు, ఎస్సి పాలెం యువకులు ఉన్నారు.

# బాల్య వివాహాలను నివారించేందుకు సమష్టిగా కృషి చేయాలి ఎంపీడీవో డాక్టర్ సుజాత



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 14)**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన బంగారు బాల్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ సుజాత మాట్లాడుతూ అందరూ సమస్వంతో బాలల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయాలన్నారు. బాలికలను సాధికారత దిశగా ఎదగనిస్తేనే వారి భవిష్యత్తుకు భరోసా ఉంటుందన్నారు. బాల్య వివాహాలను నివారించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. బాలికల ఆరోగ్యం, విద్య, సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరిబాబు, ఈఓఆర్డి నాగేశ్వరరావు, ఎంఈఓ రవిచంద్ర, రవణమ్మ, గీత, ఏవో, పిఆర్ సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో దామోదర సంజీవయ్య జయంతి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య 14వ తేది ఫిబ్రవరి నెల 1921 సంవత్సరంలో కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో మాల దాసు కుటుంబంలో జన్మించారు. భారతీయ రాజకీయ నాయకుడు. భారతీయ రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రి ఆయన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడైన మొదటి దళిత నాయకుడు. భారతదేశంలో కార్మిక సమస్యలు, పారిశ్రామిక అభివృద్ధిపై ఒక పుస్తకం రాశారు. ఆయన వితంతువులు, వృద్ధులకు పెన్షన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో లలిత కళా అకాడమీని స్థాపించారు. ఆయన భారతదేశంలో అతి పిన్న వయస్కుడైన ముఖ్యమంత్రి, అవినీతి నిరోధక బ్యూరో కార్యాలయాన్ని ప్రవేశపెట్టారు. కర్నూలు జిల్లాలోని గాజులదిన్నె, వంశధార, పులిచింతల, కర్నూలు జిల్లాలోని ఆత్మకూరు సమీపంలోని వరదరాజుల స్వామి ప్రాజెక్టు వంటి నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేశారని ఇండియా పోస్ట్ 2008 ఫిబ్రవరి 14న అతని గౌరవార్థం రూ.5ల స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది కె సంపూర్ణమ్మ, టి కృష్ణవేణి, యం శివకుమారి, వై మృధుల్ కుమార్, పాఠకులు పాల్గొన్నారు.



# నష్టాల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11400 కోట్లు ఆర్థిక ప్యాకేజీ

## కేంద్ర సహాయ ఉక్కు, పరిశ్రమ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**



నష్టాల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను ఆదుకునేందుకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వం 11400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించడం జరిగిందని కేంద్ర సహాయ ఉక్కు, పరిశ్రమ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఒంగోలు నగరంలోని బాలాజీ తిరుపతిరావు కళ్యాణమండపంలో జరిగిన నూతన అధ్యక్షతన ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నూతన అధ్యక్షుడు సన్మానించి అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిశ్రమ భవిష్యత్తు అభివృద్ధి పనులు నడిపించేందుకు అవకాశాలు ఉన్నాయని అన్నారు. స్టీల్ ఉత్పత్తిని 2030 సంవత్సరం నాటికి 300 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచే విధంగా కృషి చేస్తున్నామని వారు తెలిపారు. పరిశ్రమముల మనుగడను కు ఏ విధమైన ఆటంకాలు ఉండవని వారు తెలిపారు. కొంత మంది కావాలని తప్పు పట్టించేందుకు ప్రకటనలు చేస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని వారన్నారు. నాలుగు నెలలుగా పేరుకుపోయిన బకాలిని కూడా అందించడం జరిగిందని వారు తెలిపారు. భారతీయ జనతా పార్టీ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం విశాఖ రైల్వే జోన్కు స్థలం కేటాయించాలని కారణంగానే రైల్వే జోన్ పక్రియ ఆగిపోయిందని దానిని ఇప్పుడు స్థల సేకరణ అయిన తర్వాత రైల్వే జోన్ ప్రకటించారని విధులు కూడా కేటాయించడం జరిగిందని పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొన్నారు.

# సెగ్గం శ్రీనివాసరావును ఎంపిక చేయడం ఆనందదాయకం

## కేంద్ర భారీ, ఉక్కు సహాయ మంత్రి భూపతి శ్రీనివాసవర్మ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**

భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సెగ్గం శ్రీనివాసరావు ఎంతో కష్టపడి పనిచేసి ఈ స్థాయికి రావడం జరిగిందని కేంద్ర భారీ , ఉక్కు సహాయ మంత్రి భూపతి శ్రీనివాస వర్మ అన్నారు. ఒంగోలు నగరంలోని బాలాజీ తిరుపతిరావు కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా ఎంపికైన సెగ్గం శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల నుంచి కార్యకర్త స్థాయి నుండి నాయకులు స్థాయి వరకు ఎదిగి ఒదిగి పని చేసిన బీసీ సామాజిక వర్గానికి చెందిన సెగ్గం శ్రీనివాసరావును బిజెపి నూతన అధ్యక్షునిగా ఎంపిక చేయటం ఆనందదాయకమని అన్నారు అందరూ నాయకులు కలిసి పనిచేసి పార్టీ ప్రతిష్టను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల పదాధికారుల ప్రధాన కార్యదర్శి మధుకర్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిడమనూరు కళ్యాణ చక్రవర్తి, మాట్లాడుతూ పార్టీ బలోపేతం అభివృద్ధి క్రింది స్థాయిలో సంక్షేమాలను పథకాలను తీసుకువెళ్లి భారతీయ జనతా పార్టీ వైపు ముగ్గు చూపే విధంగా పనిచేయాలని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తూ ఆయన నాయకత్వాన్ని బలపరుస్తున్నాయని, అందుకోసమే పార్టీని మరింత అభివృద్ధి సాధిస్తే రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి చత్తాను చాటుకొని రాష్ట్రస్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలని నాయకత్వన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు , ఎస్ఎన్ పాడు మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, జిల్లా ఇంచార్జ్ జి. రవిశంకర్, బాపట్ల బిజెపి ఇన్చార్జి పి.వి కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు సిరసనగండ్ల శ్రీనివాసరావు, పీవీ శివారెడ్డి, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, డాక్టర్ కే నరసింహారావు, లక్ష్మీనారాయణ, డి శివాజీ, దామోదర్, పెముల మోజీ, ఆంజనేయులు, సరోజిని, తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిని నాయకులు ఘనంగా సత్కరించారు.











# రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

## జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 14)**

రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని మాదాలవారిపాలెం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అన్నారు.

**రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు:**

రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుందన్నారు. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట రుణాల పై





వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీ పై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యం పై రాయితీ, పంట రుణాలు, పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుందని తెలిపారు. సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుందని చెప్పారు. గ్రామంలో గల గ్రామ సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, విఆర్ఓ, సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుందన్నారు.

**నమోదు విధానం:**

రైతులు వారి ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్), తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, వ్యవసాయశాఖ అధికారి జైనులాబ్దిన్, రైతులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఆత్మకూరులో మంత్రి ఆనం పర్యటన

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 14)**

నేడు ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కార్యక్రమాలను ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఫిబ్రవరి 15న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం ఉదయం 09 గంటలకు ఆత్మకూరు వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 09.15 గంటలకు ఆత్మకూరు సత్రం సెంటర్‌లో (8వ వార్డు) తడి చెత్త-పొడి చెత్త - హోమ్ కంపోస్టింగ్ అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. ఉదయం 10.00 గంటలకు శ్రీ అలఘునాథ స్వామి వారి దేవస్థానంలో (7వ వార్డు) ప్రత్యేక పూజా కార్యక్రమం. అనంతరం స్థానిక మీడియాతో ప్రెస్ మీట్ నిర్వహించనున్నారు. అనంతరం మాబాష ఇంటి వద్ద తేనెటి విందులో పాల్గొననున్నారు. 14వ వార్డు కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్య కుమారుని వివాహ నలుగు కార్యక్రమం (పాత మున్సిపల్ ఆఫీసు వద్ద)లో పాల్గొననున్నారు. ఉదయం 11.00 గంటలకు ఆర్ - బి గెస్ట్ హౌస్ వద్ద (20వ వార్డు) అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుందన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతకు నిబంధనలు ప్రచార స్టిక్కర్లను వాహనాలకు ఏర్పాటు చేసుకునే కార్యక్రమ ప్రారంభోత్సవం చేయనున్నారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు ఏపీఆర్ఈఐ సొసైటీ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల నందు మినరల్ వాటర్ యూనిట్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు.

# దివ్యాంగులను ఆదుకుందాం

## లోక్ అదాలత్ కోర్టు స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ డాక్టర్ నూకతోటి రవికుమార్



**(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, ఫిబ్రవరి 14)**

చట్టబద్ధంగా దివ్యాంగులకు రావాల్సిన సంక్షేమ పథకాలను అమలుపరిచి వారిని ఆదుకుందాం అని జిల్లా లోకదాలత్ కోర్టు స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ డాక్టర్ నూకతోటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయపూర్తి ఏ భారతి, స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండలంలో 15 రోజులు పాటు దివ్యాంగుల సంక్షేమం కోసం అవగాహన సదస్సుల నిర్వహణలో భాగంగా శుక్రవారం మండలంలోని ఎండ్లూరి గ్రామంలో ఇంటింటి ప్రచార కేంద్రంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడి కేంద్రంలో సమావేశం నిర్వహించారు. దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు, ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులతో నిర్వహించిన ఈ సమావేశంలో రవికుమార్ పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకుని వారిని చక్కదిద్దాలని కోరారు. అదేవిధంగా పరిసరాల శుభ్రతని పాటించాలని, బాల్యవివాహాల వచ్చే అనర్థాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాధికారాసంస్థ పారలీగల్ వాలంటీర్ పాటిబండ్ల సతీష్ ,అంగన్వాడి టీచర్ అట్లూరి పద్మ, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, విలేజ్ హెల్త్ క్లినిక్ ఎంఎల్‌హెచ్‌పి జీవనజ్యోతి, ఆశా వర్కర్లు సుజాత, పద్మ తల్లిదండ్రులు టి రామాంజనేయులు నాయుడు, కుంచాల రామారావు, పలువురు తల్లులు పాల్గొన్నారు.

# భారీ పరిశ్రమకు భూములు ఇవ్వం నాలుగు గ్రామాల ప్రజల తీర్మానం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 14)**

భారత పెట్రోలియం వారు ఏర్పాటు చేయబోతున్న భారీ పరిశ్రమకు ఎట్టి పరిస్థితులలో భూములు ఇవ్వబోమని నాలుగు గ్రామాల ప్రజలు కరేడు అలాగాయపాలెం నందు సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. రామాయపట్నం చాకిచెర్ల కరేడు గ్రామ కాపులు మాట్లాడుతూ పచ్చని మా పంట పొలాలను బలవంతంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. నాలుగు గ్రామాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు సైతం పాల్గొన్నారు. నాలుగు గ్రామాల ప్రజలు త్వరలో మరోసారి సమావేశమై జాయింట్ యాక్షన్ కమిటీగా తయారవుతామని అన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మిరియం శ్రీనివాసులు, రైతు కూలీ సంఘం నాయకులు నాంచార్లు పాల్గొని పూర్తిస్థాయిలో తమ మద్దతు ఉంటుందని ప్రసంగించారు.

# స్కూల్ బస్ డ్రైవర్‌లకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశవ్వర్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 14)**

బాపట్ల జిల్లాలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈ రోజు స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నందు స్కూల్ బస్ డ్రైవర్‌లకు ఉచిత వైద్య పరీక్షలు, రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ ఎస్. పి టి.పి.విఠలేశవ్వర్ మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయంలో మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని పర్సనల్ సమస్యలతో వత్తిడులకు లోనవుతూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదం జరగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. డ్రైవర్లు డ్రైవ్ చేసి ఇంటికి తిరిగొచ్చేవరకు ఇంటి దగ్గర భార్య, పిల్లలు ఎదురు చూస్తూ ఉంటారన్న విషయాన్ని డ్రైవర్లు గుర్తుపెట్టుకోవాలన్నారు. బస్ లలోనూ ఆటో లలోనూ పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లడం నేరమని తెలిపారు. బస్ లను నడపడానికి కావలసిన అన్ని డాక్యుమెంట్లను ఫోర్స్ లో ఉండేలా చూసుకోవాలన్నారు. టు వీలర్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని కోరారు. ప్రమాదాలలో గాయపడిన వారికి సాయం చెయ్యడానికి పౌరులు అందరు ముందుకు రావాలని, వారికి పోలీసుల నుండి గాని, మెడికల్ సిబ్బంది నుండి గాని ఏ విధమైన ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగం గా డ్రైవర్లకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఎస్.విజయమ్మ మాట్లాడుతూ డ్రైవర్లు తరచు వైద్య పరీక్షలు చేయించు కోవాలని మరీ ముఖ్యంగా కంటి చూపునకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు. పి.ఎం.జె. వై జీవిత భీమా పథకం లో జాయిన్ కావాలని డ్రైవర్లను ఆమె కోరారు. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, టి.కె.పరంధామ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ బస్‌లను ఎప్పటికప్పుడు కండిషన్లో ఉండేలా చూసుకోవాలని, హైవే జంక్షన్ లలోను, కాలువ పక్క రోడ్ లలోనూ డ్రైవ్ చేసేప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. బస్ లో ప్రయాణించే విద్యార్థులు తమ కుటుంబ సభ్యులుగా భావించి వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్ల పై ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ, డిఎం బి శ్రీమన్నారాయణ, ఆప్థమాలజిస్ట్ శ్రీనివాసరావు, సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ, కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ రంగారావు, ప్రసన్నకుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ పి.అంకమ రావు, కిషోర్ బాబు అధిక సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.





# అమరావతి పై మారీచుడులా వ్యవహరించిన జగన్

## పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**

దేవతల రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలని చంద్రబాబు కంకణం కట్టుకుంటే అధికారంలోకి వచ్చిన జగన్ మారీచుడులా వ్యవహరించాడని అందుకు నిదర్శనంగా అమరావతిలోని బౌద్ధ క్షేత్రంలో మద్యం దుకాణం నిర్వహించిన దుర్మార్గుడని పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ధ్వజమెత్తారు. శుక్రవారం అమరావతిలో వైకాపా హయాంలో విధ్వంసానికి గురైన పర్యాటకా ప్రదేశాలను ఆయన సందర్శించి వాటి హీనస్థితి పట్ల విస్మయం వ్యక్తం చేశారు. కాలచక్ర మ్యూజియం, ధ్యానబుద్ధప్రాజెక్ట్, ద్యానబుద్ధవనం, నూనెగుండం చెరువు, ద్యానబుద్ధఘాట్లను సందర్శించి వాటి నిర్వహణలోపాన్ని గుర్తించాడ ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న అమరావతిని పర్యాటకంగా తీర్చి దిద్దాల్సిన గత ప్రభుత్వం రాజధాని అమరావతి మీద ఉన్న ద్వేషాన్ని ఈ అమరావతి మీద కూడా చూయించారన్నారు. నిత్యం విదేశీ పర్యాటకులు వచ్చే ప్రదేశాన్ని కళాహీనంగా మార్చి చరిత్ర హీనుడుగా జగన్ మారుతాడన్నారు. మత విశ్వాసాలను దెబ్బకొట్టే విధంగా బౌద్ధ క్షేత్రంలో మద్యం దుకాణం పెట్టడం అంటే బౌద్ధ మతాన్ని కించపరచడమే అన్నారు. ఇటువంటి చర్యలు ఎవరైనా చేస్తారా అంటూ ప్రశ్నించారు. వెంటనే పర్యాటకాశాఖ ఉన్నతాధికారులకు అర్ధంతరంగా నిలిచిపోయి ధీన స్థితిలో ఉన్న వాటిపై నివేదిక తయారు చేసి పనులు మొదులు పెట్టి మళ్లీ అమరావతిని పర్యాటకంగా తీర్చి దిద్దడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీవీఎం కృష్ణచైతన్య, అడ్మిన్ మేనేజర్ కొలిశ్రీధర్, యూనిట్ మేనేజర్ శ్రీనివాసు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి కుమారుడి వివాహ వేడుకకు

## హాజరైన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 14)**

కడప నగరంలో మెడా రఘునాథరెడ్డి కన్వెన్షన్ హాల్ లో జరిగిన కడప ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి వివాహ వేడుకకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రైవేటు విద్యాసంస్థల నాయకులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## ఏపీ మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించిన మంత్రి నారాయణ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 14)**
మున్సిపాలిటీల్లో పాలన పటిష్ఠం చేసేలా 176 పోస్టులు కొత్తగా భర్తీ చేయడం పై మంత్రి నారాయణకు సంఘం అధ్యక్షుడు కృష్ణ మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి నాయుడు బాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో మున్సిపల్ ఉద్యోగుల సేవలు చాలా కీలకమైనవిగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపల్ శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఉద్యోగులు ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. మున్సిపల్ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## ముఖ్యమంత్రికి ఇది సరైన పద్ధతి కాదు

### కందుకూరును ప్రకాశం జిల్లాలో కలుపుతాననే విషయం మర్చిపోయారా? 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ప్రశ్న



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 14)**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేను అధికారంలోకి వచ్చిన వంద రోజులలో కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలుపుతానని ప్రకటించిన విషయాన్ని మర్చిపోయారా అంటూ 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చి రెండు వందల రోజులుదాటుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ మళ్లీ మీరు మా నియోజకవర్గానికి ఏ విధమైన సమాధానం చెప్పాలని వస్తున్నారన్నారు. అమరావతి ఒకటే అభివృద్ధి చెందితే సరిపోదు మా నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను గౌరవించకుండా ముఖ్యమంత్రి కందుకూరి నియోజకవర్గానికి రావడం నియోజకవర్గ ప్రజల అందరిని అవమాన పద్ధతమేనని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలపటానికి ఎన్ని కోట్లు ఖర్చు అవుతుందని కాలయాపన చేస్తున్నారు అని ప్రశ్నించారు. 15 ఏళ్ల తర్వాత కందుకూరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలవటంలో ముఖ్యమైన కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతానని ప్రకటించడమే గెలుపుకు కారణమని శ్రీనివాసులు తెలిపారు. జిల్లాల విభజన అశాస్త్రీయంగా జరిగిందని మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేస్తూ కందుకూరు, అద్దంకి నియోజక వర్గాలను ప్రకాశం జిల్లాలో కలుపుతానని మీరు బహిరంగ సభలో బహిరంగంగా ప్రకటించి నేటికీ ఆ ప్రక్రియ మొదలు పెట్టకుండా కాలయాపన చేయటం ముఖ్యమంత్రికి సరైన పద్ధతి కాదని శ్రీనివాసరావు అన్నారు.

## విద్యుత్ రీడర్స్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**
ఫిబ్రవరి 20వ తేదీకి విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే విద్యుత్ రీడర్స్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని గురువారం ఒంగోలులో మల్లయ్య లింగయ్య భవనంలో మీటర్ రీడర్స్ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు ఏఐటీయూసీ నగర నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్‌లు. మీటర్ రీడర్స్ నాయకులు జిల్లా కార్యదర్శి సిద్దయ్య మాట్లాడుతూ విద్యుత్ డిపార్ట్మెంట్లో గత 15ఏళ్ల నుంచి నెల నెల రీడింగ్ తీస్తూ విద్యుత్ డిపార్ట్మెంట్లో సేవలందిస్తున్న మీటర్ రీడర్స్ ఈరోజు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి వచ్చింది . రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చిన తరుణంలో మా ఉద్యోగుల ఉపాధి దెబ్బతినే పరిస్థితి వచ్చింది, కాబట్టే ఈ మహాసభ రాబోయే రోజుల్లో ఉద్యోగ భద్రత కోసం భవిషత్ ప్రణాళిక చర్చించిందన్నారు. మన సమస్యల పరిష్కారం ప్రణాళిక రూపొందించేందుకు సన్నాహాలు చేసునేందుకు మహాసభలు వేదికవుతున్నాయంటూ మహా సభలు జయప్రదం చేయాలని కోరారు. మీటర్ రీడర్స్‌కు విద్యుత్ సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలన్నారు. కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ మాల్యాద్రి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పి పిచ్చయ్య, ఒంగోలు డివిజన్ కార్యదర్శి బి సిద్దయ్య, రీడర్స్ మల్లికార్జున, దత్తు, మధు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

### యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 14)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ , జిల్లా ఉపాధి కార్యాలయం సీడప్ సంయుక్త ఆధ్వర్యంలో, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియం, ఎర్రగొండపాలెం నందు మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గూడూరి ఎరిక్షన్ బాబు హాజరై మాట్లాడుతూ ఇటువంటి జాబ్ మేళా కార్యక్రమంలో మన ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మరిన్ని నిర్వహించి ఇక్కడ ఉన్న నిరుద్యోగ యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ అధికారులను మరిన్ని జాబ్ మేళాలు ఈ నియోజకవర్గంలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో 20 కంపెనీల ప్రతినిధులు పాల్గొని వారి యొక్క కంపెనీలలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమం నాకు కంపెనీల వారీగా 270 మంది నిరుద్యోగ యువత హాజరవుగా, అందులో 96 మంది వివిధ ఉద్యోగాలకు సెలెక్ట్ కాగా 17మంది రెండవ రౌండ్‌నకు షార్ట్ లిస్ట్ అయ్యారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో మల్లికార్జున్ నాయుడు, తహసీల్దార్, ఎర్రగొండపాలెం,జే రవితేజ యాదవ్ ,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, రజనీకాంత్ , జేడియం, సీడ్ అప్, జె.రాజారావు ,జిల్లా ఉపాధి కల్పనాధికారి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.












## ఎంపీ మాగుంట యోగక్షేమాలు తెలుసుకున్న మేయర్ సుజాత





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**
ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత , ఎంపీ యోగక్షేమాలు అడిగి తెలుసుకొని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో ఒంగోలు రావాలని కోరుకున్నారు. అలాగే తన అభిమానులు కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు.







## కేంద్ర మంత్రి భూపతి శ్రీనివాసవర్మను కలిసిన బీజేపీ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**
ఒంగోలులోని తిరుమల రావు కళ్యాణం మండపంలో జరిగిన జిల్లా నూతన అధ్యక్ష ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వచ్చిన కేంద్ర ఉక్కు సహాయ మంత్రి భూపతి శ్రీనివాసవర్మ వర్మకి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిడమనూరి కళ్యాణ్ చక్రవర్తి, యోగయ్య యాదవ్, డి. శివాజీ, పేముల మోజీ, మరియు తదితర బిజెపి నాయకులు.









## ఎస్ఐడిబిఐ నెల్లూరు బ్రాంచ్ నూతన కార్యాలయ ప్రాంగణ ప్రారంభోత్సవం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 14)**
స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్ఐ డి బి ఐ ఫిబ్రవరి 14న నెల్లూరు బ్రాంచ్ కోసం తన కొత్త కార్యాలయ ప్రాంగణాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ఆ ఎస్ ఐ డి బి ఐజనరల్ మేనేజర్ చంద్రమౌళి వేమూరు అధ్యక్షత వహించారు, కస్టమర్లు, డిప్యూటీ డైరెక్టర్, డిఐసి నెల్లూరు ఎస్ఐ డిబిఐ అధికారుల సమక్షంలో కొత్త ప్రాంగణాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తన ప్రారంభ ప్రసంగంలో, జనరల్ మేనేజర్ చంద్రమౌళి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎమ్మెస్ ఎంఇ క్లస్టర్‌లపై ప్రభుత్వ దృష్టిని మరియు ఎమ్మెస్ ఎం ఇల ఫైనాన్సింగ్ అభివృద్ధిపై ఎస్ ఐ డి బి ఐ పాత్రను నొక్కిచెబుతూ, కేంద్ర బడ్జెట్‌లో వివరించిన కీలక విధాన దిశలను హైలైట్ చేశారు. జిల్లా పరిసర ప్రాంతాలలో ఎమ్మెస్ ఎం ఇల క్రెడిట్ మరియు అభివృద్ధి అవసరాలను తీర్చడానికి నెల్లూరు శాఖను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సమ్మిళిత వృద్ధి విధానం ద్వారా ఎం ఎస్ ఎం ఈలకు సాధికారత కల్పించేందుకు ఎస్ ఐ డి బి ఐ నిబద్ధతను ఆయన మరింత నొక్కి చెప్పారు. ఎస్ఐడిబిఐతో సహా బ్యాంకుల నుండి ఆర్థిక సహాయాన్ని సమర్థవంతంగా పొందేందుకు ఎం ఎస్ ఎం ఈలకు ఆర్థిక క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. కార్యక్రమంలో భాగంగా నెల్లూరు శాఖ నుండి ఆర్థిక సహాయం పొందిన మూడు ఎంఎస్ఎంఈ యూనిట్లకు మొత్తం 2.25 కోట్లు విలువ గల మంజూరు ఉత్తర్వులు అందజేశారు. జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ మెహబూబ్ బాషా పాల్గొని వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమాల ఇడిపిగురించి వివరించారు. కేవలం క్రెడిట్ లభ్యత కంటే వ్యాపార విజయాన్ని నిర్ధారించడంలో నైపుణ్యాలు, అనుభవం, సాంకేతికత అప్‌గ్రేడ్‌ల ప్రాముఖ్యతను ఆయన వివరించారు . టి.విద్యా సాగర్, డీజీమ్, ఎన్ కామేశ్వరరావు, ఎజిమ్ తిరుపతి, నెల్లూరు రైస్ మిల్లర్స్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం రెడ్డి , ఎస్ డి బి ఐ నెల్లూరు బ్రాంచ్ ఇన్‌చార్జి కె కృష్ణ తొ పాటు నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేట, ఒంగోలు ప్రాంతాల నుండి సుమారు 20 మంది సంభావ్య కస్టమర్‌లు కార్యక్రమానికి హాజరయ్యారు.





